# రూ.10,293 కోట్లతో ఆరు పరిశ్రమలు

- సీఐపీబీ సమావేశంలో ఆమోదం
- 17,312 మందికి ప్రత్యక్ష ఉపాధి

**ఈనాడు, అమరావతి:** రాష్ట్రంలో మరో ఆరు పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. వీటిలో మూడు కర్నూలులో, రెండేసి చొప్పున నెల్లూరు, విశాఖపట్నంలో ఏర్పాటు కానున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షతన శుక్రవారం ఆయన కార్యాలయంలో జరిగిన రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు (ఎస్ఐపీబీ) సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ పరిశ్రమల ద్వారా రాష్ట్రానికి రూ. 10,293 కోట్ల పెట్టుబడులు రానున్నాయి. 17,312 మందికి ఉపాధి లభించనుంది. ఇందులో రెండు ఉక్కు కర్మాగారాలను కర్నూలు జిల్లాలో ఏర్పాటు చేయనున్నారు. హిందుస్థాన్ కోకాకోలా సంస్థ విశాఖలో రూ. 1,275 కోట్లు, నెల్లూరులో రూ. 2,225 కోట్లతో బాటిలింగ్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయనుంది.

| పరిశ్రమ | ఉత్పత్తి | ప్రాంతం | పెట్టుబడి | ప్రత్యక్ష ఉపాధి | పరోక్ష ఉపాధి |
|---|---|---|---|---|---|
| జైరాజ్ ఇస్పాత్ లిమిటెడ్ | ఇంటిగ్రేటెడ్ స్టీల్‌ప్లాంట్ | కర్నూలు | రూ. 2,938 కోట్లు | 1,060 | 4,940 |
| ఎంపీఎల్ మినరల్ ప్రై.లి. | ఇంటిగ్రేటెడ్ స్టీల్‌ప్లాంట్ | కర్నూలు | రూ. 687 కోట్లు | 2,000 | 10,000 |
| శాంతిరాం కెమికల్స్ ప్రై.లి. | కెమికల్ ప్లాంట్ | కర్నూలు | రూ. 900 కోట్లు | 650 | 4000 |
| రెడ్సన్ సీమ్‌లెస్ ప్రై.లి. | స్టీల్ ట్యూబ్స్ | నెల్లూరు | రూ. 508 కోట్లు | 500 | 345 |
| హిందుస్థాన్ కోకాకోలా ప్రై.లి. | బాటిలింగ్ ప్లాంట్ | నెల్లూరు, విశాఖ | రూ. 2,225 కోట్లు | 1102 | --- |
| వ్యాస్ క్యాన్సర్ రీసెర్చ్ ప్రై.లి. | క్యాన్సర్ రీసెర్చ్ పార్క్ | విశాఖపట్నం | రూ. 3,035 కోట్లు | 12,000 | 17,500 |